క్లుప్తంగా

పల్లాకు ఘనస్వాగతం పలకాలి

బచ్చన్నపేట: నేడు(శనివారం) మండలంలోని తమ్మడపల్లి, చిన్నరాంచర్ల, పోచన్నపేట గ్రామాల్లో పర్యటించనున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఘన స్వాగతం పలకాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రం లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

నేటి సమావేశాన్ని జయప్రదం చేయండి

చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్‌లో నేడు(శనివారం) బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభ సమావేశాన్ని జయప్రదం చేయాలని చిల్పూరు ఆలయ చైర్మన్, క్లస్టర్–4 ఇన్‌చార్జ్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని పల్లగుట్ట, కృష్ణాజీగూడెం, ఫత్తేపూర్, గార్లగడ్డ తండా గ్రామాల్లో శుక్రవారం క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రారంభ సమావేశానికి మంత్రి హరీశ్‌రావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సాదం నర్సింహులు, నాయకులు చిర్ర నాగరాజు, బాసెట్టి జయప్రకాష్, రత్నాకర్‌రెడ్డి, బొట్టు చేరాలు, ఆనందం, రమేష్ పాల్గొన్నారు. అలాగే మల్కాపూర్, చిన్నపెండ్యాల, నష్కల్ గ్రామాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు.

పరామర్శ



పాలకుర్తి: మండలంలోని బమ్మెర, సిరిసన్నగూడెం, గూడెల్ల గూడెం గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదేవి సందర్శించి వారికి ఆర్థికసాయం అందించారు. శుక్రవారం ఉషాదేవి మృతుల కుటుంబాల సభ్యులు బమ్మెర గ్రామంలో గుర్రం సారయ్య, ఆలకుంట్ల రాములు, పెద్దూరి కమలమ్మ, సిరిసన్న గూడెంలో కసర్ల హర్షిత్, గూడెల్ల గూడెం గ్రామంలో నల్ల సక్కుబాయిలు మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలి

తరిగొప్పుల: మండలకేంద్రంలో కుంట శిఖం, ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నాయకులు ప్రచారం, రెవెన్యూ అధికారులు ఎన్నికల నిర్వహణ పనిలో నిమగ్నమై ఉండగా అదునుగా భావించిన కొందరు మండలకేంద్రంలోని కుడికుంట శిఖం, అసైన్డ్ సర్వేనంబర్ 275, 276, 277 భూముల్లో అక్రమ నిర్మాణం చేపడుతున్నారన్నారు. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాంబ్రహ్మాచారి, తలకొక్కుల శ్రీనివాస్, మ్యాకల కిష్టయ్య పాల్గొన్నారు.

శేషాచార్యుల సేవలు మరువలేనివి

చిల్పూరు: ఎన్నో ఏళ్లుగా చిల్పూరు ఆలయ ప్రధాన అర్చకులుగా పనిచేసి భక్తుల సంఖ్య పెరిగే విధంగా చేసిన సౌమిత్రి శేషాచార్యుల సేవలను నేటికి మరువలేనివని ఈఓ లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావులు అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఆలయ అర్చకులు రంగాచార్యుల తండ్రి శేషాచార్యుల మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్వగృహంలో హోమ కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమావేశంలో అర్చకులు శేషు, కృష్ణమాచార్యులతో పాటు రమేష్, వీరన్న, గొల్లపల్లి వాసు, నారగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

కోమటి రెడ్డిని కలిసిన 'ఎర్రమల్ల'

జనగామ: మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రబెల్లికి వడ్డెర సంఘం మద్దతు

దేవరుప్పుల: పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎర్రబెల్లి దయాకర్‌రావు వరుస విజయోత్సవాన్ని చాటేలా సంపూర్ణ సహకారాలు అందిస్తామని ధర్మాపురం వడ్డెర సంఘం మద్దతు పలికారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల ప్రతినిధి ఆలకుంట్ల యాదగిరి, వెంకన్న, కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, సర్పంచ్ అశోక్, దేవరాజ్, గోగుల సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు



హన్మంతాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



బచ్చన్నపేటలో..



లింగాలఘణపురం: కొత్తపల్లిలో..

బచ్చన్నపేట: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించొద్దని డీపీఎం వినీత అన్నారు. మండల కేంద్రంతో పాటు చిన్నరాంచర్ల, పోచన్నపేట, ఇటుకాలపల్లి నాగిరెడ్డిపల్లి తమ్మడపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరి సీసీలు విజయలక్ష్మి, తిరుమల, నర్సింహులు, పీఏసీఎస్ సీఈఓ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

నర్మెట: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఏపీఎం మాదారపు రవి అన్నారు. మండలంలోని హన్మంతాపూర్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ఏ గ్రేడు క్వింటాకు రూ.2,203లు, సాధారణ రకం క్వింటాకు రూ.2,183లు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భూక్యా అనిత, సీసీలు కవిత, యాదగిరి, కుమార్, ఇంద్రధనుస్సు గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు జంగిటి కుసుమ, సభ్యులు పోతన రేఖ, మాచర్ల కవిత, రాయారపు భారతి, భాగ్యలక్ష్మి, వీఓఏలు పుష్ప, పినింటి కవిత, పంచాయతీ కార్యదర్శి యాకూబ్ పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం, నవాబుపేట, కొత్తపల్లి, వనపర్తి గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, మల్లేశం, వీఓఏలు ఉమా, భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

అధికార పార్టీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు

స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర



మాట్లాడుతున్న సింగపురం ఇందిర

రఘునాథపల్లి: ఇందిరమ్మ ఇళ్లు, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం మండలంలోని మండలగూడెం, రామరాయనిబంగ్లా, ఎర్రగడ్డతండా, మేకలగట్టు, గిద్దబండతండా, ఆంధ్రాతండా, పొట్టిగుబ్బటితండా, మంగళిబండతండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్, జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, రవిగౌడ్, లింగాజీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీలకు చెందిన యూత్ నాయకులు ప్రశాంత్, ఉపేందర్, శ్రీనివాస్, గుగులోతు శ్రీనివాస్ తదితరులు ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

జఫర్‌గఢ్: మండలంలోని తీగారం, తమ్మడపల్లి (ఐ) తదితర గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి సింగపురం ఇందిరాకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు జిట్టబోయిన గోపాల్, అనిల్‌కుమార్, డానియల్, స్వామి, అశోక్ పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న ఎర్రబెల్లి దంపతులు



మంత్రిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఆయన సతీమణి ఉషాదేవి సందర్శించి ఆశీస్సులు తీసుకున్నారు. శుక్రవారం సద్గురు సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిత్యా నిర్మాలానంద, సెలవోజు చంద్రమౌళి సద్గురు మాత చంద్రకళ హేమలత దేవి ఆధ్వర్యంలో ఆలయం నిర్మించారు. ఈ నెల 25 నుంచి 27 వరకు ఆలయంలో ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు

దేవరుప్పుల: అసెంబ్లీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం బూత్ కమిటీల ఏర్పాటులో బీఆర్‌ఎస్ ముందంజలో ఉందని ఆ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మాధాపురం క్లస్టర్ ఇన్‌చార్జ్ బస్వ మల్లేషమ్ పర్యవేక్షణలో తూర్పు, దుబ్బ, దేవునిగుట్ట, లాకావత్ తండా గ్రామ పంచాయతీల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి దిశనిర్దేశనం చేశారు.

తొమ్మిదేళ్లలో బీఆర్‌ఎస్ చేసింది శూన్యం



దేవరుప్పుల: కాంగ్రెస్‌లో చేరిన వారితో ఝాన్సీరెడ్డి

కొడకండ్ల: తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం రేగుల, రేగులతండా, గుమ్ములబండతండాల్లో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. త్వరలో జరుగబోవు ఎన్నికల్లో దయాకర్‌రావుకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం 50 కుటుంబాలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి, నెల్లుట్ల, నాగారం గ్రామాల్లో శుక్రవారం గడపగడపు కాంగ్రెస్ నినాదంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి నర్సింహ్ములు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

దేవరుప్పుల: తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం గట్టాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కామారెడ్డిగూడెంకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్

తరిగొప్పుల: మండల కేంద్రానికి చెందిన కవి రచయిత, ఫొటోగ్రాఫర్ జంగ వీరయ్య(48) అనారోగ్యంతో ఈ ఏడాది మే నెలలో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి కుమార్తె వీర వైష్ణవి చదువు నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అదజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు పానుగంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు బానోత్ రవీందర్, హిమబిందు, షఫీ మహమ్మద్, అబిద్ హుస్సేన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రచారం చేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకోసం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబటి కిషన్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

జఫర్‌గఢ్: కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండో రోజు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జఫర్‌గఢ్ మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన కార్యకర్తలు కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్ల, పటేల్‌గూడెం, చీటూరు, లింగాలఘణపురం, జీడికల్, వనపర్తి తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం చేశారు.

రఘునాథపల్లి: కడియం శ్రీహరిని లక్ష ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యమని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, జిల్లా రైతు బంధు సభ్యుడు మారుజోడు రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

విజయదుర్గాదేవికి పూజలు

రఘునాథపల్లి: కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని విజయదుర్గాదేవి, ఎల్లమ్మతల్లికి జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, జిల్లా రైతు బంధు సభ్యుడు మారుజోడు రాంబాబు పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కడియం కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, బీఆర్‌ఎస్ నాయకులు దుబ్బాక నాగేష్, యాదరాములు, ఎండీ బాషుమియా, దుబ్బాక హరీష్‌గౌడ్, రామారావు, హరినాథ్, అన్వేష్, నాగరాజు, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

న్యూట్రిషన్ కిట్ల అందజేత

జనగామ రూరల్: పట్టణంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీతేజ మాట్లాడుతూ గర్భిణులు న్యూట్రిషన్ కిట్స్‌లో ఉన్న పోషక పదార్థాలను వినియోగించడం ద్వారా రక్తహీనత అధికమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్యాధికారి రహిమాన్, లావణ్య నీలిమ, ఉపేంద్ర, అనిత, స్వప్న, మంగ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో చెక్‌పోస్టు

జఫర్‌గఢ్: ఎన్నికల సందర్భంగా మండల కేంద్రం జఫర్‌గఢ్ గ్రామ శివారులో నల్లబండ వద్ద చెక్‌పోస్టును రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు కలిసి శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంజినేయులు మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిపై ఆరోపణలు చేయడం సరికాదు

చిల్పూరు: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణలో అభివృద్ధి ఎంతో జరుగుతుందని, కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆరోపణలు చేసే ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల అనంతరం అడ్రస్ లేకుండా పోతాయని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నష్కల్, రాజవరం గ్రామాల్లో గడపగడపకూ ప్రచారం నిర్వహించిన అనంతరం రాజవరంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యాకూబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై మండి పడ్డారు.

యువకుడి ఆత్మహత్య

జనగామ రూరల్: మనస్పర్థలతో గడ్డి మందుతాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెంకిర్యాలలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కీర్తి మధు (21) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇంట్లో మనస్పర్థలు రావడంతో బుధవారం తెల్లవారుజామున గడ్డి మందు తాగాడు. వెంటనే స్థానిక ఆస్పత్రికి, అక్కడి నుంచి ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఎంపీపీ కళింగరాజు, ప్రశాంత్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

పోటీకి సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న పృథ్వీ

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో జనసేన పార్టీ అన్నింటికి సిద్ధంగా ఉందని నవంబర్ 3వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గదె పృథ్వీ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లుగా పార్టీలో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడానని, నేడు ప్రజలు నాయకత్వ మార్పు కోరుతున్నారన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానన్నారు. ఈ సమావేశంలో రజాక్, సమ్మయ్య, పవన్, సాయి, వినయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో కేంద్రం వాటా..

- జనగామ బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి



మాన్‌సింగ్‌తండాలో గిరిజనులతో దశమంత్‌రెడ్డి

నర్మెట: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని బీజేపీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. మండల పరిధి ఇప్పలగడ్డ, ఆగాపేట, మాన్‌సింగ్‌తండా, డీసీ తండా, మచ్చుపహాడ్, సూర్యబండతండా, ఇసుకబాయితండా, గండిరామారం తదితర గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా నాటి నుంచి కేంద్రమే పేదలకు ఉచిత బియ్యం ఇస్తోందని, రైతులకు సుమారు 50 శాతానికే ఎరువులు, ట్రాక్టర్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. జీపీలకు 90 శాతం నిధులు కేంద్ర సర్కారే ఇస్తున్నదని, ప్రసూతి మహిళలకు ఇచ్చే కేసీఆర్ కిట్‌లో 50 శాతం, ఆయుష్మాన్ భారత్‌తో పేదవాడికి ఉచిత వైద్యం, డబుల్ బెడ్రూం పథకంలో ఒక్కో ఇంటికి రూ.3 లక్షల వాటా కేంద్రానిదేనని వివరించారు. కేసీఆర్ చెప్పిన విధంగా కేజీ టూ పీజీ, ఉచిత ఎరువులు, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన, రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ, పంట నష్టం ఏమైందో బీఆర్‌ఎస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు.

కేసీఆర్‌ను ఇంటికి పంపడం ఖాయం

బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు



మాట్లాడుతున్న గుండె విజయరామారావు

జఫర్‌గఢ్: హామీల అమలులో విఫలమైన సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి సాగనంపడం ఖాయమని నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి గుండె విజయరామారావు అన్నారు. స్థానిక ఆర్య వైశ్య భవనంలో బీజేపీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీలతో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని సీఎం కేసీఆర్ ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తౌటి సురేష్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు అంజిరెడ్డి, సాయిబాబా, ఎండీ వలిపాషా, కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, బుర్ర తిరుపతిగౌడ్, వినయ్, యాకలక్ష్మి, వెంకటేష్‌యాదవ్, మదన్‌మోహన్, ఎస్.రమేష్, గద్దం లింగస్వామి, పవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి వాహనం తనిఖీ

జనగామ: హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారి జనగామ మండలం పెంబర్తి పోలీసు చెక్‌పోస్టు వద్ద మాజీ మంత్రి, బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి విజయరామారావు వాహనాన్ని శుక్రవారం పోలీసుల తనిఖీ చేశారు. హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వస్తున్న క్రమంలో పోలీసుల టీం బి.ఖాసిం, సుమన్, తదితరులు వాహనాన్ని తనిఖీ చేసిన అనంతరం పంపించారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రవీణ్, తదితరులు

వేంపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డికి జిల్లాకు చెందిన బొడ్డు ప్రవీణ్ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఆయన ఇడుపుల పాయలోని వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించి ఆయన సమాధి వద్ద 101 టెంకాయలు కొట్టి పొర్లుదండాలు పెట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబం అంటే తనకెంతో అభిమానమని, మహానేత తనయుడు ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 2024లో రెండోసారి సీఎం పీఠాన్ని అధిరోహించాలని జనగామ నుంచి తాడేపల్లికి సైకిల్‌యాత్ర చేసినట్లు తెలిపారు. తెలంగాణలో వైఎస్సార్‌టీపీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని, వైఎస్సార్ కుమార్తె షర్మిల అవకాశం ఇస్తే జనగామ నుంచి పోటీచేస్తానని పేర్కొన్నారు. టికెట్ ఇవ్వకపోయినా వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకొని ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీకాంత్, శివ, జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే ముఠాలు, కొట్లాటలు

బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ అంటేనే మొదటి నుంచి ముఠాలు, కొట్లాటలని, కాంగ్రెస్ పార్టీ నేతల కళ్ళబొల్లి మాటలు విని ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్సీ, ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలో నేడు నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశ సభాస్థలిని శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను, బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కాగా ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం నేడు(శనివారం) మధ్యాహ్నం 3 గంటలకు ఘన్‌పూర్‌లో నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరవుతున్నారన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెలిదె వెంకన్న గుప్తా, సీహెచ్.నరేందర్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, పోగుల సారంగపాణి, గన్ను నర్సింహులు, బూర్ల శంకర్, తోట సత్యం, గట్టు మనోహర్, గోనెల ఉపేందర్ పాల్గొన్నారు.

'శవ రాజకీయాలు మానుకోవాలి'

జఫర్‌గఢ్: ఇందిరా శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇల్లందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరిపై ఉన్న అభిమానంతో సభకు హాజరైన వృద్ధురాలు రైలు ప్రమాదంలో మృతి చెందితే దీన్ని రాజకీయాలకు ముడిపెడుతూ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా మాట్లాడడం దారుణమన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, పెండ్లి స్వామి, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిళి, ఎస్ శ్రీధర్, కుల్లా రాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

రఘునాథపల్లి: మండలంలోని భాంజీపేటలో స్వర్గీయ చెరుకు యాదగిరిగౌడ్ స్మారకార్థం ఆయన తనయుడు చెరుకు రమేష్ స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచి క్రమశిక్షణ అలవర్చుకొని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. కానిస్టేబల్ ఉద్యోగాలకు ఎంపికైన గ్రామానికి చెందిన గైని రాకేష్, గుంటుపల్లి మాధురిని ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి కన్వీనర్ గొరిగె రవి, మాజీ సర్పంచ్ గైని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పగిడిపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.